RNI NO TGTEL/25/A3369

సమస్త ప్రక్షాళనం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : సంగారెడ్డి, సంపుటి : 01 సంచిక : 198 ఎడిటర్ : జె. భాస్కర్, సోమవారం16-11-2026 పేజీలు : 04 వెల : 2/-

తుమ్మడిహట్టిపై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి

- ఖేలో ఇండియా గేమ్స్‌కు రావాలని ప్రధానిని ఆహ్వానించిన సీఎం
- పర్యావరణ అనుమతులు ఇచ్చేలా చూడండి
- ప్రధాని మోదీతో సీఎం రేవంత్, మంత్రుల భేటీ
- ఇరిగేషన్ ప్రాజెక్టులపై చర్చించామన్న ఉత్తమ్



ప్రధానమంత్రి నరేంద్రమోదీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులకు అనుమతులు, వివాదాల పరిష్కారానికి సహకరించాలని కోరారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టుల అనుమతులు, అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల పనులు వేగవంతం చేశామని, భూ నిర్వాసితులకు పరిహారం వేగంగా అందజేస్తున్నామని సీఎం తెలియజేశారు.

పీఎం మోదీతో రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి అధికారిక నివాసంలో ఆదివారం సమావేశం అయ్యారు. సమావేశంలో కేంద్ర క్రీడా, యువజన వ్యవహారాల శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరిలు పాల్గొన్నారు.

ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును 152 మీటర్ల వద్ద నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

ఇటీవల మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో భేటీ అయిన విషయాన్ని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. మహారాష్ట్రలో ముంపునకు అవసరమైన పరిహారం ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ సాగు నీటి అవసరాల దృష్ట్యా తుమ్మిడిహెట్టికి మహారాష్ట్రను ఒప్పించాలని ప్రధానమంత్రి మోదీని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుతో తెలంగాణలోని వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగు నీటి అవసరాలకు గ్రావిటీ ద్వారా నీటిని వినియోగించుకునే అవకాశం కలుగుతుందని రేవంత్ మోదీకి తెలిపారు. డాక్టర్ ఎస్.జైపాల్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతమ్మ సాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల పథకంలపై రాష్ట్ర ప్రభుత్వం భారీగా వ్యయం చేసినా

మిగతా 2లో

మావోయిస్టుల హింసాకాండతో ఆదివాసీలు నష్టపోయారు

- దేశం సాధించిన విజయాల్లో నక్సలిజం
- మావోయిజం నుంచి విముక్తి

పొందడం కూడా ఒకటని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.



మావోయిస్టుల హింసాకాండ వల్ల ఆదివాసీలు నష్టపోయారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. గత ప్రభుత్వాలు గిరిజనుల సంక్షేమాన్ని పట్టించుకోకుండా వారిని గాలికొదిలేశాయని ఆరోపించారు. నక్సలైట్లు గిరిజనుల ఓటు హక్కును సైతం కాలరాసినా నాటి పాలకులు చోద్యం చూస్తూ ఉండిపోయారని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 151వ జయంతి సందర్భంగా మహారాష్ట్ర గడ్చిరోలిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధాని వర్చువల్‌గా ప్రసంగించారు. 3వేల కోట్ల రూపాయల విలువైన 246 అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. దశాబ్దాలుగా కనీస వసతులకు నోచుకోని గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మోదీ తెలిపారు.

2



“12ఏళ్లలో మోదీపై నాలుగు అణాల అవినీతి ఆరోపణ కూడా లేదు”

- కాంగ్రెస్‌పై అమిత్‌షా తీవ్ర విమర్శలు

- భారత్ సమిట్‌లో ప్రజాస్వామ్యంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా కౌంటర్ ఇచ్చారు.
- ఈ క్రమంలో కాంగ్రెస్ అవినీతిపై ఆరోపణలు చేశారు.

2లో



కేతిక ఆవిష్కరణల్లో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

అధునాతన సాంకేతికతను వినియోగించుకునే దేశంగా కాకుండా కీలక రంగాల్లో నూతన ఆవిష్కరణలు చేస్తూ ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదగాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆకాంక్షించారు.

అధునాతన సాంకేతికతను వినియోగించుకునే దేశంగా కాకుండా కీలక రంగాల్లో నూతన ఆవిష్కరణలు చేస్తూ ప్రపంచానికి నాయకత్వం వహించే స్థాయికి భారత్ ఎదగాలని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆదివారం పిలుపునిచ్చారు. దేశ భద్రతా సన్నద్ధత, ఆత్మనిర్భరత (స్వయం సమృద్ధి) కోసం దేశంలోని ‘నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్’ (చీణు) వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరముందని ఆయన నొక్కి చెప్పారు. నాన్-డిస్ట్రక్టివ్ ఎవాల్యుయేషన్, ఎనేబ్లింగ్ టెక్నాలజీస్‌పై జరిగిన 36వ వార్షిక సదస్సు, ఏరోస్పేస్‌లో నాన్-డిస్ట్రక్టివ్ టెస్టింగ్‌పై జరిగిన 15వ అంతర్జాతీయ సింపోజియంను ఉద్దేశించి వర్చువల్‌గా ప్రసంగించారు. “ఆధునిక తనిఖీ సాంకేతికతలలో దేశీయ సామర్థ్యాలను పెంపొందించడం ఎంతో అవసరం. ముఖ్యంగా నాణ్యత ప్రమాణాలను ప్రోత్సహించడం, వ్యూహాత్మక రంగాల్లో పరీక్ష ఫలితాల కచ్చితత్వం, విశ్వసనీయత, సమగ్రతను

మిగతా 2లో

మురసు తుపానుతో ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం..
కేంద్ర బృందానికి వివరించిన చంద్రబాబు



- కేంద్ర బృందంతో వర్చువల్‌గా సమావేశమైన సీఎం చంద్రబాబు
- రాష్ట్రానికి తక్షణ తుపాను సాయం అందించాలని విజ్ఞప్తి
- నాలుగు జిల్లాల్లోని 60 ప్రాంతాల్లో పర్యటించిన కేంద్ర బృందం
- క్షేత్రస్థాయిలో నష్టం తీవ్రంగా ఉందని తెలిపిన కేంద్ర అధికారులు

మురసు తుపాను కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. రాష్ట్రంలో తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల బృందంతో ఆదివారం ఆయన వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర హోంశాఖ సంయుక్త కార్యదర్శి చిత్తరంజన్ దాస్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం తాము క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వివరించింది.

వరుస తుపాన్లు, ఎల్ నినో ప్రభావం వల్ల రైతాంగంతో పాటు పలు కీలక రంగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని

మిగతా 2లో



మీ పని మీరు చేసుకోండి, నా పని నేను చేసుకుంటా: వీడ్కోలు వార్తలపై గడ్కరీ

- రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు వస్తున్న వార్తలను తోసిపుచ్చిన నితిన్ గడ్కరీ
- రిటైర్మెంట్ ప్రచారాన్ని అవాస్తవంగా పేర్కొన్న కేంద్ర మంత్రి
- తన వ్యాఖ్యలను మీడియా సందర్భం లేకుండా ప్రసారం చేసిందని వెల్లడి
- ట్రస్ట్ బాధ్యతల గురించే మాట్లాడానని స్పష్టీకరణ
- రాజకీయాలు లేదా మంత్రివర్గ మార్పులతో దీనికి సంబంధం లేదన్న గడ్కరీ కార్యాలయం

2లో

రాహుల్ గాంధీకి సీఎం బాడీగార్డ్‌లా వ్యవహరిస్తున్నారు: కేటీఆర్ విమర్శలు

- కాంగ్రెస్ బీజేపీ నేతల తీరుపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రాహుల్ బైక్ వెనుక మంత్రులు పరిగెత్తడంపై ఆగ్రహం
- తెలంగాణ పునాది ఆత్మగౌరవమన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్
- ప్రభుత్వ కార్యక్రమాల్లో రాహుల్ ప్రొటోకాల్‌పై బీఆర్ఎస్ ప్రశ్నలు
- ఫిట్‌గా ఉన్నందునే పరిగెత్తానన్న పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్



తెలంగాణ రాష్ట్రం ఆత్మగౌరవం అనే ప్రాతిపదికన ఏర్పాటయిందని, అయితే కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఈ విషయాన్ని ఎప్పటికీ అర్థం చేసుకోలేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

మిగతా 2లో

ఇజ్రాయెల్‌లో రాజకీయ మలుపులు

- ఐక్య ప్రభుత్వానికి నెతన్యాహు పిలుపు
- ఈజెన్‌కోట్ తిరస్కరణ
- ఇజ్రాయెల్‌లో ప్రభుత్వ ఏర్పాటుపై రాజకీయ పోరు కొనసాగుతోంది.
- జాతీయ ఐక్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ఈజెన్‌కోట్‌తో చర్చలకు సిద్ధమని నెతన్యాహు ప్రకటించారు.



2లో

తుమ్మడిహట్టిపై మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించండి



పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులు పెండింగ్‌లో ఉండటంతో తాగు నీటి ప్రయోజనాలు అందడం లేదని మోదీ దృష్టికి తీసుకెళ్లారు. పర్యావరణ అనుమతుల విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు సానుకూల తీర్పు ఇచ్చినందున ఏమాత్రం ఆలస్యం లేకుండా పర్యావరణ, ఇతర అనుమతులు ఇచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ఖేలో ఇండియా గేమ్స్‌కు రావాలని ఆహ్వానం

హైదరాబాద్‌లో డిసెంబరు నెలలో నిర్వహించనున్న 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026' ప్రారంభ, ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మోదీని రేవంత్ ఆహ్వానించారు. ఆహ్వాన పత్రికను పీఎంకు సీఎం అందజేసి, గేమ్స్ లోగో, మస్కట్‌ల గురించి వివరించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో దేశవ్యాప్తంగా ఉన్న 7,000 మందికి పైగా అత్యుత్తమ యువ క్రీడాకారులు పాల్గొననున్నారని, భవిష్యత్తులో ఆసియా క్రీడలు, ఒలింపిక్స్ వంటి ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు వారికి ఇదొక చక్కని వేదిక కానుందని సీఎం వివరించారు.ఎమరోవైపు హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లా కేంద్రాల్లో క్రీడల నిర్వహణకు స్టేడియాలు సిద్ధం చేసినట్లు కేంద్ర మంత్రి మాండవీయకు సీఎం తెలిపారు.

27 క్రీడాంశాల్లో 7,000 మందికి పైగా క్రీడాకారులు తలపడనున్నారని తెలిపారు. మూడేళ్లలోనే రాష్ట్ర క్రీడా బడ్జెట్‌ను రూ.113 కోట్ల నుంచి రూ.465 కోట్లకు పెంచినట్లు సీఎం కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రంలో ఇప్పటికే 61 మినీ స్టేడియాల నిర్మాణం పూర్తి కాగా, మరో 15 స్టేడియాల పనులు వివిధ దశల్లో ఉన్నాయని రేవంత్ వివరించారు.

"రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోదీ సహకారం కోరాం. ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతుల విషయంలో చొరవ చూపాలని విజ్ఞప్తి చేశాం. తుమ్మిడిహెట్టి-ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రాముఖ్యతను ప్రధానికి వివరించాం. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఒప్పించాలని ప్రధానిని కోరాం. సమ్మక్క-సారక్క బ్యారేజీ అనుమతులపై వేగం పెంచేలా చూడాలని ప్రధానిని కోరాం"

పర్యావరణ అనుమతులు

ప్రాజెక్టుల పర్యావరణ అనుమతుల విషయంలో చొరవ చూపాలని ప్రధాన మంత్రిని కోరినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. తుమ్మడిహెట్టి-ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్రాముఖ్యతను వివరించినట్లు చెప్పారు. తుమ్మడిహట్టిపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి ఒప్పించాలని ప్రధానిని కోరినట్లు ఉత్తమ్ పేర్కొన్నారు.

మావోయిస్టుల హింసాకాండతో ఆదివాసీలు నష్టపోయారు

ఆయా ప్రాంతాల ప్రగతి కోసం లక్ష కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. గిరిజన వర్గాలు ఎల్లప్పుడూ అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడ్డాయని ప్రశంసించారు. దేశంలో 50 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడం, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత్ సాధించిన అతిపెద్ద విజయాల్లో ఒకటని అన్నారు.d"మావోల హింస వల్ల గిరిజన సమాజం ఎక్కువగా నష్టం పోయింది. 2014లో దేశంలోని దాదాపు 125 జిల్లాలు మావోయిజం, నక్సలిజంతో ఇబ్బందిపడ్డాయి. ఏటా వందలాది హింసాత్మక ఘటనలు జరిగేవి. ఈ ఘటనల్లో వేలాది మంది అమాయకులు తమ ప్రాణాలను కోల్పోవాల్సి వచ్చింది. మృతుల్లో ఆదివాసీ సోదర సోదరీమణులే అత్యధిక సంఖ్యలో ఉండేవారు. గత ప్రభుత్వాలు మావోయిజం, నక్సలిజం బారిన పడిన గిరిజనులను గాలికి వదిలేశాయి. గిరిజనుల హక్కులను లాక్కున్నా నోటికి తాళం వేసుకుని కూర్చున్నారు. గిరిజన సమాజ సోదర సోదరీమణులను కనీసం ఓటు కూడా వేయనిచ్చేవారు కాదు.

అప్పటి ప్రభుత్వాలు కేవలం ప్రేక్షక పాత్ర వహిస్తూ కళ్లు మూసుకున్నాయి. నేడు నక్సలిజం-మావోయిజం పూర్తిగా అంతం కావడంతో గిరిజన సమాజానికి చెందిన తల్లులు, సోదరీమణులు మాకు తమ ఆశీస్సులను అందిస్తున్నారు. దేశం సాధించిన విజయాల్లో నక్సలిజం-మావోయిజం నుంచి విముక్తి పొందడం కూడా ఒకటి. కొద్ది రోజుల క్రితమే ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ కేంద్రంలో నేను భద్రతా దళాలతో కలిసి దీపావళి జరుపుకొన్నాను. ఒకప్పుడు ప్రజలు వెళ్లడానికి కూడా భయపడిన ప్రాంతం అది. గడ్చిరోలితో సహా నక్సల్ ప్రభావిత ప్రాంతాలన్నింటిలోనూ ఇప్పుడు కేవలం దీపావళి దీపాలే కాకుండా, ప్రజల జీవితాల్లో ఒక కొత్త ఆశాకిరణం కూడా ప్రసరించింది."

బిర్సా ముండా జయంతికి దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా కార్యక్రమాలు

'జనజాతీయ గౌరవ్ దివస్' అనేది గిరిజన సమాజం గౌరవానికి, గిరిజన నాయకుడు బిర్సా ముండా అందించిన స్ఫూర్తికి సంబంధించిన పండుగ అని ప్రధాని మోదీ అభివర్ణించారు. "2021 నవంబర్ 15 నుంచి 'జనజాతీయ గౌరవ్ దివస్' (గిరిజన గౌరవ దినోత్సవం) జరుపుకొంటున్నాం. నేడు ఇది ఒక జాతీయ వేడుకగా మారింది. గతేడాది భగవాన్ బిర్సా ముండా జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా కార్యక్రమాలు జరిగాయి. వీటిలో కోట్ల మంది పౌరులు పాల్గొన్నారు.

ఒకప్పుడు అనేక పండుగలు, సందర్భాలు విదేశీ దృక్కోణం నుంచి నిర్ణయించేవారు. కానీ నేడు, భారతదేశం తన వారసత్వాన్ని, చరిత్రను, వీరులను స్వదేశీ గర్వంతో స్మరించుకుంటోంది. ఇది మన జాతీయ చైతన్యంలో వచ్చిన ఒక పెద్ద మార్పునకు సంకేతం." అని ప్రధాని మోదీ అన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 15న జనజాతీయ గౌరవ్ దివస్‌ను పాటిస్తారు. 1875లో గిరిజన సమాజంలో జన్మించిన బిర్సా ముండా, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా జరిగిన గిరిజన ప్రతిఘటనలో ప్రముఖ నాయకుడిగా ఎదిగారు.

"12పళ్లలో మోదీపై నాలుగు అణాల అవినీతి ఆరోపణ కూడా లేదు"- కాంగ్రెస్‌పై అమిత్‌షా తీవ్ర విమర్శలు

కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మహారాష్ట్రలోని పుణెలో ఆదివారం జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ గత పాలనలో రూ. 12 లక్షల కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ మచ్చలేని పాలనతో పోలుస్తూ విమర్శలు గుప్పించారు. గత 12 సంవత్సరాల తమ పాలనలో ప్రధాని మోదీపై కనీసం నాలుగణాల అవినీతి ఆరోపణ కూడా రాలేదని ఆయన స్పష్టం చేశారు. వరుసగా 3 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత కాంగ్రెస్ పార్టీ తన అసహనాన్ని వివిధ మార్గాల్లో బయటపెడుతోందని అమిత్ షా ఎద్దేవా చేశారు.

హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన భారత్ సమిట్ -2026లో '2014లోనే భారత ప్రజాస్వామ్యం ధ్వంసమైందని, ఎన్నికల ప్రక్రియలో అక్రమాలు జరిగాయని' కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించిన నేపథ్యంలో అమిత్ షా దీనికి కౌంటర్ ఇచ్చారు. దేశాన్ని అంతర్జాతీయ వేదికలపై విమర్శించడం ద్వారా అధికారంలోకి రాలేరని వ్యాఖ్యానించారు. "ఎన్నికల్లో పోరాడటం, గెలవడం, ఓడిపోవడం అనేవి ఆయా పార్టీల నాయకుల పనితీరుపై ఆధారపడి ఉంటాయి.

వరుసగా మూడు సార్లు ఓడిపోవడంతో కాంగ్రెస్ తీవ్ర అసహనంతో ఉంది. దేశ ప్రజలు మీకు (కాంగ్రెస్) పదేళ్ల పాటు అవకాశం ఇచ్చారు. ఆ సమయంలో మీరు ఏకంగా రూ. 12 లక్షల కోట్ల విలువైన కుంభకోణాలు, అవినీతికి పాల్పడ్డారు. అందుకే దేశ ప్రజలు మిమ్మల్ని దిల్లీ గద్దె నుంచి దించి, నరేంద్ర మోదీని ప్రధాన మంత్రిని చేశారు.

రాహుల్ గాంధీకి అమిత్ షా సూచనలు..

రాహుల్ గాంధీపై విమర్శలు చేస్తూ- అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్ఠను దిగజార్చడం ద్వారా అధికారం దక్కదని అమిత్ షా అన్నారు. 'రాహుల్ గాంధీకి నేను ఒక సలహా ఇస్తున్నాను. అంతర్జాతీయ వేదికలపై భారత్‌ను అప్రతిష్టపాలు చేయడం వల్ల మీకు అధికారం రాదు. మీకు నిజంగా అధికారం కావాలంటే విదేశీ పర్యటనలు ఆపి, భారతదేశంలోని గ్రామాల్ని సందర్శించండి. అప్పుడు ఏదో ఒక రోజు మీ వంతు రావొచ్చు.' అని పేర్కొన్నారు. ప్రపంచమంతా కొనియాడుతున్న మోదీ నాయకత్వాన్ని, భారత అభివృద్ధి ప్రయాణాన్ని దెబ్బతీయాలని రాహుల్ చూస్తున్నారని ఆరోపించారు. రాహుల్ తన మాట వినరని, కానీ కాంగ్రెస్ కార్యకర్తలు ఇదే దారిలో ఆయన్ను అనుసరిస్తే మరో 30 ఏళ్ల పాటు ఆ పార్టీ అధికారంలోకి రాదని షా జోస్యం చెప్పారు.

భారత్ సమిట్ 2026పై రాజకీయ దుమారం

కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్‌లో శనివారం నిర్వహించిన 'భారత సమిట్- 2026' వేదికగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై అమిత్ షా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి దేశ విదేశాల నుంచి వామపక్ష భావజాలాన్ని ప్రచారం చేసే వారిని కాంగ్రెస్ ఆహ్వానించిందని విమర్శలు గుప్పించారు. భారత్ సమిట్ పేరుతో నిర్వహించిన సదస్సులో రాహుల్ గాంధీ భారత వ్యతిరేక అభిప్రాయాలను వ్యక్తం చేశారని షా ఆరోపించారు.

రాహుల్ గాంధీకి సీఎం బాడీగార్డ్‌లా వ్యవహరిస్తున్నారు: కేటీఆర్ విమర్శలు

పాల్గొన్న కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల తీరుపై ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా తీవ్రంగా స్పందించారు. తెలంగాణ కాంగ్రెస్, బీజేపీ నేతలకు పదవుల తాలూకు హుందాతనం, గౌరవం తెలియకుండా పోయిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. గాంధీ కుటుంబానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక బాడీగార్డులా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు సైతం రాహుల్ గాంధీ నడుపుతున్న బైక్ వెనుక నౌకర్ల మాదిరిగా పరుగులు తీస్తున్నారని ఎద్దేవా చేశారు. శనివారం నాడు గిగ్ వర్కర్లతో కలిసి రాహుల్ గాంధీ నిర్వహించిన బైక్ ర్యాలీ దృశ్యాలను ప్రస్తావిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ఇదే సమయంలో బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని కూడా కేటీఆర్ తప్పుపట్టారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గతంలో అమిత్ షా కాళ్లకు మొక్కడం, ఆయన చెప్పులు మోయడం వంటి చర్యలను గుర్తుచేస్తూ, ఇది అత్యంత సిగ్గుచేటైన, అనుచితమైన ప్రవర్తన అని విమర్శించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఈ రెండు జాతీయ పార్టీలు ఏనాడూ గౌరవించలేవని ఆయన స్పష్టం చేశారు.

కాగా, రాహుల్ గాంధీ బైక్ వెనుక తాను పరిగెత్తడంపై టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టత ఇచ్చారు. తాను కూడా బైక్‌పైనే వెళుతున్న క్రమంలో వాహనం స్కిడ్ అయ్యిందని, రాహుల్ గాంధీ తనను గమనించి పక్కకు పిలిచారని తెలిపారు. తాను శారీరకంగా ఫిట్‌గా ఉన్నందునే పక్కనే పరిగెత్తుకుంటూ వెళ్లానని, రాహుల్ గాంధీ వెంట అలా పరిగెత్తడం తన అదృష్టంగా భావిస్తున్నానని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

మరోవైపు, అధికారిక ప్రభుత్వ కార్యక్రమాల్లో రాహుల్ గాంధీ పాల్గొనడంపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకుని నీతులు చెబితే సరిపోదని, ముందుగా రాజ్యాంగ విలువలను గౌరవించడం నేర్చుకోవాలని హితవు పలికింది. ఏ హోదాలో, ఏ ప్రొటోకాల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రారంభిస్తున్నారని ప్రశ్నించింది. రాహుల్ గాంధీ శనివారం గిగ్ వర్కర్ల సంక్షేమ ప్యాకేజీని ప్రకటించడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 'భారత్ సమ్మిట్' ముగింపు సభలో ప్రసంగించిన నేపథ్యంలో బీఆర్ఎస్ ఈ ప్రశ్నలను సంధించింది.

మీ పని మీరు చేసుకోండి, నా పని నేను చేసుకుంటా: వీడ్కోలు వార్తలపై గడ్కరీ

తాను క్రియాశీల రాజకీయాల నుంచి వైదొలగబోతున్నట్లు వస్తున్న వార్తలను కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా ఖండించారు. ఆ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, అవి పూర్తిగా అవాస్తవాలని స్పష్టం చేశారు. తాను ఒక సందర్భంలో చేసిన వ్యాఖ్యలను ప్రసార మాధ్యమాలు వక్రీకరించి చూపించాయని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

నాగపూర్‌లో 17వ అగ్రోవిజన్ వ్యవసాయ ప్రదర్శన సన్నాహక సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడిన ఆయన, ఈ ప్రచారంపై వ్యంగ్యంగా స్పందించారు. "వయసు పైబడుతున్న కొద్దీ నవతరాన్ని ముందుకు తీసుకురావాలని అనడం సహజం. అయితే దాన్ని పట్టుకుని గడ్కరీ రిటైర్ కాబోతున్నారని మీరే తప్పుడు కథనాలు రాస్తున్నారు. మీరు మీ పని చేసుకుంటూ వెళ్లండి.. నేను నా పని నేను చేసుకుంటూ పోతాను" అని మీడియా ప్రతినిధులతో పేర్కొన్నారు.

ఈ వివాదానికి దారితీసిన నేపథ్యాన్ని పరిశీలిస్తే.. ఇటీవల నాగపూర్ జిల్లా కాటోల్‌లో లక్ష్మణ్‌రావ్ మాన్కర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఈ ట్రస్ట్ దాదాపు 40,000 మంది విద్యార్థులకు, 1,600 మంది ఉపాధ్యాయులతో ఏకల్ విద్యాలయాలను నడుపుతోంది. ఆ సభలో ఆయన మాట్లాడుతూ.. తాను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నానని, కొవిడ్ అనంతర పరిస్థితుల్లో మునుపటిలా అధిక శ్రమతో పనిచేయలేకపోతున్నానని వ్యాఖ్యానించారు. అందువల్ల తదుపరి తరం యువతకు ట్రస్ట్ బాధ్యతలను అప్పగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అయితే, ఆయన వ్యాఖ్యలను అన్వయిస్తూ కేంద్ర మంత్రివర్గంలో మార్పులు జరగనున్నాయనే ప్రచారంతో ముడిపెట్టి, గడ్కరీ మంత్రి పదవికి లేదా క్రియాశీల రాజకీయాలకు స్వస్తి పలకబోతున్నారంటూ సోషల్ మీడియా, పలు వార్తా సంస్థల్లో ప్రచారం జరిగింది. దీనిపై మరోసారి క్లారిటీ ఇచ్చిన గడ్కరీ, ఆ ప్రకటన కేవలం లక్ష్మణ్‌రావ్ మాన్కర్ ట్రస్ట్ భవిష్యత్తు, నిర్వహణ కోసమే ఉద్దేశించినదని తేల్చిచెప్పారు. ఒక తరం నుంచి మరో తరానికి అనుభవాన్ని, మార్గదర్శకత్వాన్ని అందించడం సహజ ప్రక్రియ అని ఆయన వివరించారు. అంతకుముందు ఆయన కార్యాలయం కూడా ఒక అధికారిక ప్రకటన విడుదల చేస్తూ.. మంత్రి ప్రసంగాన్ని కొన్ని మీడియా ఛానళ్లు పూర్తిగా సందర్భం లేకుండా ప్రసారం చేశాయని, ఆ వ్యాఖ్యలకు రాజకీయాలతో ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేసింది.

ఇజ్రాయెల్‌లో రాజకీయ మలుపులు

నెతన్యాహు తన ప్రతిపాదనను వివరించారు. ఇటీవల ఈజెన్‌కోట్‌తో జరిగిన సంభాషణ తర్వాత దేశంలో విస్తృత స్థాయిలో ఐక్య ప్రభుత్వం అవసరమనే అభిప్రాయం మరింత బలపడిందని నెతన్యాహు చెప్పారు. ఇజ్రాయెల్ ఉనికిని, యూదుల దేశంగా దాని గుర్తింపును అంగీకరించే పార్టీలన్నీ ఈ ప్రభుత్వంలో భాగస్వాములు కావాలని సూచించారు. ముఖ్యంగా యూదుల ప్రాబల్యం ఉన్న పార్టీలతో ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దేశం ప్రస్తుతం అనేక భద్రతాపరమైన సవాళ్లను ఎదుర్కొంటోందని ఆయన పేర్కొన్నారు. ఇరాన్ నుంచి ఎదురవుతున్న ముప్పును ప్రధానంగా ప్రస్తావించారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. యురేనియం శుద్ధి ప్రక్రియను తిరిగి వేగవంతం చేయడంతోపాటు అణ్వాయుధాల తయారీ దిశగా అడుగులు వేస్తే ఇజ్రాయెల్ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇలాంటి పరిస్థితుల్లో చిన్న కూటమి ప్రభుత్వంతో దేశ భద్రతను కాపాడటం సాధ్యం కాదని నెతన్యాహు అభిప్రాయపడ్డారు. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చే పార్టీలపై ఆధారపడే ప్రభుత్వం కూడా ఈ సవాళ్లను ఎదుర్కోలేదని వ్యాఖ్యానించారు.

జాతీయ ఐక్య ప్రభుత్వం ఏర్పడితేనే దేశ భద్రతకు అవసరమైన నిర్ణయాలు తీసుకోవచ్చని చెప్పారు. దీర్ఘకాలం పాటు ఇజ్రాయెల్ భద్రతకు భరోసా కల్పించవచ్చని అన్నారు. ఈజెన్‌కోట్‌తో తనకు చాలా ఏళ్లుగా పరిచయం ఉందని నెతన్యాహు గుర్తు చేశారు. ఆయన ఇజ్రాయెల్ సైన్యాధిపతిగా పనిచేసినప్పటి నుంచే తమ మధ్య సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఇటీవల జరిగిన సంభాషణలోనూ దేశ భవిష్యత్తు, భద్రతకు సంబంధించిన అంశాలు చర్చకు వచ్చాయని చెప్పారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి చర్చల ద్వారా పరిష్కారానికి రావాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వంలో ఎవరు ఉండాలి, ఎవరు ఉండకూడదనే అంశాలపై ముందుగానే షరతులు పెట్టకుండా చర్చలకు రావాలని ఈజెన్‌కోట్‌ను కోరారు. దేశ భద్రత, భవిష్యత్తు కోసం కలిసి పనిచేయాలని సూచించారు. మతపరమైన సంప్రదాయాలను పాటించే హరేదీ వర్గానికి చెందిన యువత సైన్యంలో చేరే అంశాన్ని కూడా చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ విషయంలో ఆ వర్గం ప్రతినిధులతో కలిసి నిర్ణయం తీసుకోవచ్చని చెప్పారు.

నెతన్యాహుపై ఈజెన్‌కోట్ విమర్శలు.. అయితే నెతన్యాహు పిలుపును ఈజెన్‌కోట్ అంగీకరించలేదు. ఇప్పటికే లికుడ్, యెష్ అటిడ్ పార్టీల చర్చల బృందాలు మరుసటి రోజు సమావేశం కావాలని నిర్ణయించుకున్నాయని వెల్లడించారు. అలాంటప్పుడు నెతన్యాహు మీడియా ముందు ప్రత్యేకంగా చర్చలకు పిలుపునివ్వడం వెనుక రాజకీయ ఉద్దేశం ఉందని ఆరోపించారు. సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించిన ఈజెన్‌కోట్.. నెతన్యాహు ప్రకటనను మరో రాజకీయ ఎత్తుగడగా అభివర్ణించారు. చర్చల సమావేశం ఇప్పటికే ఖరారైందని తెలిసి కూడా ఆయన కొత్తగా పిలుపునిస్తున్నారని విమర్శించారు. ఐక్యత గురించి మాట్లాడుతూనే మరోవైపు రాజకీయ విభేదాలను పెంచుతున్నారని ఆరోపించారు. కెనెసెట్‌లో జరిగిన అధికారిక కార్యక్రమంలోనూ నెతన్యాహు వ్యవహరించిన తీరును ఈజెన్‌కోట్ తప్పుబట్టారు.

దేశంలో ఐక్యత కోరుకుంటున్నానని చెబుతూ ప్రజలను విభజించేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి రాజకీయ ఎత్తుగడలు తనపై పనిచేయవని, ఇజ్రాయెల్ ప్రజలను కూడా మోసం చేయలేవని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఏర్పాటుపై తన వైఖరిని కూడా ఈజెన్‌కోట్ స్పష్టం చేశారు. తన నాయకత్వంలోనే జాతీయ అత్యవసర ప్రభుత్వం ఏర్పాటు కావాలని తెలిపారు. లికుడ్ పార్టీతో కలిసి పనిచేయడానికి తాను పూర్తిగా వ్యతిరేకం కాదని, అయితే అందుకు కొన్ని షరతులు ఉన్నాయని చెప్పారు. తాను ఇప్పటికే ప్రకటించిన విధానాలను అంగీకరించడంతోపాటు తీవ్రవాద భావజాలం ఉన్న రాజకీయ శక్తుల నుంచి ఆ పార్టీ దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. నెతన్యాహు నాయకత్వంలో ప్రభుత్వంలో చేరే ప్రసక్తి లేదని ఆయన వైఖరి వెల్లడిస్తోంది.

ఐక్యతకు మద్దతుగా స్మోట్రిచ్.. మరోవైపు నెతన్యాహు ప్రతిపాదనకు ఆర్థిక మంత్రి, రిలీజియస్ జియోనిజం పార్టీ అధ్యక్షుడు బెజలెల్ స్మోట్రిచ్ మద్దతు తెలిపారు. ఈజెన్‌కోట్ ఈ ప్రతిపాదనను సానుకూలంగా పరిశీలించాలని కోరారు. దేశం కోసం రాజకీయ నాయకులు కలిసి పనిచేయాల్సిన సమయం వచ్చిందని పేర్కొన్నారు. యుద్ధరంగంలో ఐక్యత, దేశ బాధ్యత కోసం తమ పార్టీ ఎలా పనిచేస్తుందో రాజకీయాల్లోనూ అలాగే వ్యవహరిస్తుందని చెప్పారు. నెతన్యాహు చర్చలకు చాచిన చేయిని ఈజెన్‌కోట్ అందుకోవాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

మెజారిటీ కోల్పోవడంతో కొత్త సమీకరణాలు.. గత నెల జరిగిన ఎన్నికల్లో నెతన్యాహు కూటమి పార్లమెంటులో మెజారిటీ కోల్పోయింది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు కొత్త రాజకీయ సమీకరణాలు తెరపైకి వచ్చాయి. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఐజాక్ హెర్జోగ్ గత వారం ఈజెన్‌కోట్‌కు ప్రభుత్వ ఏర్పాటుకు సంబంధించిన బాధ్యత అప్పగించారు. నెతన్యాహుతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ఈజెన్‌కోట్ ఇప్పటికే విముఖత వ్యక్తం చేశారు. అయితే నెతన్యాహు లేకుండా లికుడ్ పార్టీతో కలిసి పనిచేసే అవకాశాన్ని మాత్రం పూర్తిగా కొట్టిపారేయలేదు. తన నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడాలన్నదే ఆయన ప్రధాన డిమాండ్‌గా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో నెతన్యాహు ఐక్య ప్రభుత్వ ప్రతిపాదన ఎంతవరకు ముందుకు వెళ్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇరాన్ నుంచి భద్రతా ముప్పు, సైన్యంలో హరేదీ వర్గం చేరిక వంటి అంశాలతోపాటు నాయకత్వంపై విభేదాలు కూడా ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారాయి. ఒకవైపు ఐక్యత కోసం నెతన్యాహు ప్రయత్నిస్తుంటే, మరోవైపు ఆయన నాయకత్వాన్ని ఈజెన్‌కోట్ తిరస్కరిస్తున్నారు. దీంతో ఇజ్రాయెల్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు వ్యవహారం మరింత ఉత్కంఠగా మారింది

కేతిక ఆవిష్కరణల్లో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి

కాపాడుకోవాల్సిన అవసరముంది. ఇందుకోసం ప్రత్యేక సెన్సార్లు, మూల్యాంకన పరికరాలు, సంబంధిత సాఫ్ట్‌వేర్‌లలో మన స్వదేశీ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవాలి. అలాగే, రక్షణ రంగాల్లో దేశీయ సామర్థ్యాలను అభివృద్ధి చేయడం చాలా అవసరం."

'పరికరాలను విడదీయకుండా వాటి లోపాలను గుర్తించాలి'

శస్త్రచికిత్స అవసరం లేకుండా మానవ శరీరంలోని సమస్యలను అల్ట్రాసౌండ్, ఎక్స్‌రేలు ఎలా గుర్తిస్తాయో, పరికరాలను విడదీయకుండా వాటి అంతర్గత లోపాలను గుర్తించేందుకు చీణు సాంకేతికత ఉపయోగపడుతుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. భారత రక్షణ వ్యవస్థలను ఆధునీకరిస్తున్న తరుణంలో ప్రతి విడిభాగం నాణ్యతతో ఉండాలని నొక్కి చెప్పారు. బయటకు కనిపించని లోపాల వల్ల పరికరాల జీవితకాలం తగ్గడమే కాకుండా, కీలక సమయాల్లో ఆపరేషన్ల విజయానికి ముప్పు వాటిల్లవచ్చని హెచ్చరించారు.

'నాణ్యత అనేది జాతీయ భద్రతతో ముడిపడిన అంశం'

ఒక దేశ పురోగతి కేవలం అది అభివృద్ధి చేసే సాంకేతికతలపైనే కాకుండా, అది నిర్మించే వ్యవస్థల నాణ్యత, విశ్వసనీయత, భద్రతపై కూడా ఆధారపడి ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ నొక్కి చెప్పారు. భారత రక్షణ వ్యవస్థలు మరింత అధునాతనంగా మారుతున్నందున, తయారీలో ప్రతి దశలోనూ అత్యున్నత నాణ్యత, విశ్వసనీయత ప్రమాణాలను అందుకోవాలని అన్నారు. క్షిపణులు, యుద్ధ విమానాలు, నౌకలు, అంతరిక్ష నౌకల తయారీలో నాణ్యత కేవలం నిబంధన మాత్రమే కాదని, అది జాతీయ భద్రతతో ముడిపడిన అంశమని ఆయన స్పష్టం చేశారు. రక్షణ రంగంలో స్వయం సమృద్ధి సాధించడం కేవలం ఆర్థిక లక్ష్యం కాదని, అదొక వ్యూహాత్మక అవసరమని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటు తయారీదారులు, స్టార్టప్‌లు, మీవీజులు ఇందులో కీలక పాత్ర పోషించాలని సూచించారు.

మురసు తుపానుతో ఏపీకి రూ.2,484 కోట్ల నష్టం.. కేంద్ర బృందానికి వివరించిన చంద్రబాబు

సీఎం చంద్రబాబు కేంద్ర బృందానికి తెలిపారు. తీర ప్రాంతంలో భవిష్యత్తులో తుపాన్లను తట్టుకునేలా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం తగిన ఆర్థిక సహకారం అందించాలని కోరారు. క్షేత్రస్థాయి పరిస్థితులపై కేంద్ర ప్రభుత్వానికి త్వరగా సమగ్ర నివేదిక సమర్పించి, తక్షణ సాయం అందేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర బృందం పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి వద్ద ప్రస్తావించింది. ఆకస్మిక వరదల కారణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, విద్యుత్ స్తంభాలు భారీగా దెబ్బతిన్నాయని తెలిపింది. అయితే, ప్రభుత్వం ముందస్తుగా కాలువలు, వాగుల్లో పూడికతీత పనులు చేపట్టడం వల్ల నష్టం తీవ్రత చాలావరకు తగ్గిందని పేర్కొంది.

అర్నబ్ తుపానుతో పోలిస్తే మురసు తీవ్రత వల్ల తూర్పుగోదావరి జిల్లాలో 80 శాతం, ఏలూరు జిల్లాలో 90 శాతం వరకు వరి పంట దెబ్బతిన్నట్లు తెలిపింది. మామిడి, బొప్పాయి వంటి ఉద్యాన పంటలకు భారీ నష్టం వాటిల్లిందని వివరించింది. పత్తి రైతులకు బీమా ప్రీమియం ఎక్కువగా ఉండటం వల్ల చాలామంది బీమా చేసుకోలేకపోయారని, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు అధిక పరిహారం ఇచ్చేలా చూడాలని సూచించింది. బాధితులకు నెల రోజుల్లో మూడుసార్లు రేషన్ పంపిణీ, పాఠశాల విద్యార్థులకు యూనిఫాంలు, గిరిజనులకు ప్రత్యేక సాయం అందించే అంశాలను

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడాకారులను ప్రోత్సహించిన మాద్రి పృథ్వీరాజ్










సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 16 నవంబర్ 2026పటాన్ చెరువు లోని +ఎవీజ మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో లక్ష్యం షోటోఖాన్ అకాడమీ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ జాతీయ ఓపెన్ కరాటే ఉ కుంగ్ఫు ఆల్ స్టైల్ ఛాంపియన్‌షిప్ కార్యక్రమానికి మాద్రి పృథ్వీరాజ్ గారు హాజరయ్యారుఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులను అభినందించి, వారి ప్రతిభను ప్రశంసించారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని, యువత ఇలాంటి క్రీడల్లో మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు గౌతమ్ నగర్ కాలనీలో కాళీమాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ గారు పటాన్చెరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో ఒడిశా రాష్ట్రానికి చెందిన స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించిన కాళీమాత పూజా కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల మధ్య ఐక్యతను, సోదరభావాన్ని, సాంస్కృతిక సంప్రదాయాలను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు

జగ్గారెడ్డి దంపతులకు వివాహ పత్రిక అందజేసిన రమేష్ పటేల్ దంపతులు







సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 16 నవంబర్ 2026

సంప్రదాయబద్ధంగా శాలువలతో సత్కరించి, స్వీట్లు అందజేసిన వధువు కుటుంబ సభ్యులు

ఈ నెల 25న సంగారెడ్డి గంజ్ మైదాన్‌లో భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్ వివాహం

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి దంపతులకు కాబోయే వియ్యంకుడు రమేష్ పటేల్ దంపతులు ఆదివారం వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు. సంగారెడ్డి పట్టణంలోని రామ్‌నగర్‌లో గల జగ్గారెడ్డి స్వగృహానికి విచ్చేసిన రమేష్ పటేల్ దంపతులు సంప్రదాయబద్ధంగా జగ్గారెడ్డి దంపతులను శాలువలతో సత్కరించి, స్వీట్లు అందజేసి వివాహానికి ఆహ్వానించారు.

జగ్గారెడ్డి, నిర్మల దంపతుల కుమారుడు భరత్ సాయి రెడ్డి, రమేష్ పటేల్ దంపతుల కుమార్తె పాలక్ పటేల్ వివాహం ఈ నెల 25న సంగారెడ్డి పట్టణంలోని గంజ్ మైదాన్‌లో జరగనున్న విషయం తెలిసిందే.

ఈ కార్యక్రమంలో కాబోయే వధూవరులు భరత్ సాయి రెడ్డి, పాలక్ పటేల్‌తో పాటు జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్య రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై. నరోత్తం





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 16 నవంబర్ 2026జహీరాబాద్ పట్టణంలోని ఉత్తమ్ గార్డెన్స్ లో జరిగిన రంజోల్ గ్రామం యం.చంద్రకళ, కీ.శే.నర్సింలు కుమారుని వివాహ వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మన్ వై. నరోత్తం పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసారు, ఈ వివాహా వేడుకల్లో నాయకు లు యం.డి.సలీమ్,యం. మల్లేషం,రమేష్,జి.రాజు, తదితరులు పాల్గొన్నారు

వాహా వేడుకల్లో పాల్గొన్న ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై. నరోత్తం

టి పద్మ కీర్తిశేషులు బక్కారెడ్డి కుమార్తె వివాహ వేడుకల్లోముఖ్య అతిథిగా

హాజరైన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై నరోత్తం హాజరయ్యారు



సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఎస్ రాజు 16 నవంబర్ 2026న్యాల్ కల్ మండలం ముంగి చౌరస్తా యస్.ఆర్.కే.గార్డెన్స్ లో జరిగిన న్యాల్ కల్ మండలం హద్నూర్ గ్రామం టి. పద్మ, కీ.శే. బక్కారెడ్డి గార్ల కుమార్తె వివాహా వేడుకల్లో ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై. నరోత్తం గారు పాల్గొని నూతన వదు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసారు,ఈ కార్యక్ర మంలో నాయకులు యం.మల్లేషం,యం.డి.సలీమ్, దివాకర్ రెడ్డి,శివారెడ్డి తదిత రులు పాల్గొన్నారు

ఛట్ పూజ సందర్భంగా ఉత్తర భారతీయులకు

చెరుకు పంపిణీ చేసిన మాద్రి పృథ్వీరాజ్







సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 16 నవంబర్ 2026గత మూడు సంవత్సరాలుగా కొనసాగుతున్న చెరుకు పంపిణీ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా నిర్వహించిన వీణ= ఫౌండేషన్ -- ఉత్తర భారతీయులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాద్రి పృథ్వీరాజ్ పటాన్‌చెరు: ఉత్తర భారతీయులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్ర ఛట్ పూజను పురస్కరించుకుని వీణ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని వీణ= ఫౌండేషన్ కార్యాలయంలో చెరుకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీణ= ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ గారు పాల్గొని ఉత్తర భారతీయులకు చెరుకు పంపిణీ చేసి ఛట్ పూజ శుభాకాంక్షలు తెలిపారుఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, పటాన్‌చెరు ప్రాంతంలో వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారని, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు చెందిన వారంతా పరస్పర గౌరవం, సోదరభావంతో కలిసిమెలిసి జీవిస్తున్నారని అన్నారు. వివిధ పండుగలు ప్రజల మధ్య ఐక్యత, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారుగత మూడు సంవత్సరాలుగా ఛట్ పూజ సందర్భంగా ఉత్తర భారతీయులకు చెరుకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా ఆ కార్యక్రమాన్ని కొనసాగించడం సంతోషంగా ఉందని తెలిపారు. వీణ= ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారుఈ సందర్భంగా ఉత్తర భారతీయులందరికీ ఛట్ పూజ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సూర్యభగవానుడి ఆశీస్సులతో ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, శ్రేయస్సు కలగాలని పృథ్వీరాజ్ గారు ఆకాంక్షించారు

గిగ్ వర్కర్స్ కు భరోసా!!

లక్షలాది డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లకు


తెలంగాణ ప్రభుత్వం భారీ భరోసా

తెలంగాణ గిగ్ వర్కర్స్ సంక్షేమ పథకం ప్రారంభం

నాడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ

నెరవేర్చిన రేవంత్ రెడ్డి





హైద్రాబాద్;ఎండనకా, వాననకా ఆన్‌లైన్ యాప్స్ ద్వారా సేవలందిస్తూ, ఎలాంటి ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు పడుతున్న లక్షలాది మంది డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లకు తెలంగాణ ప్రభుత్వం భారీ భరోసా ఇచ్చింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా తెలంగాణ గిగ్ వర్కర్స్ సంక్షేమ పథకం ప్రారంభమైంది. మొత్తం 12 హామీలతో తీసుకొచ్చిన ఈ పాలసీ ద్వారా కార్మికులకు ప్రమాద బీమా, వైద్య భద్రతతో పాటు ప్రత్యేక గుర్తింపు లభించనుంది. ఇదే పర్యటనలో భాగంగా భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న రాహుల్.. బీజేపీపై విమర్శలు గుప్పించారు.

తెలంగాణలోని లక్షలాది మంది డెలివరీ పార్ట్‌నర్లు, క్యాబ్ డ్రైవర్లు, ప్లాట్‌ఫామ్ ఆధారిత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఆన్‌లైన్ యాప్స్ ద్వారా సేవలందిస్తూ, ఎలాంటి ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు పడుతున్న గిగ్ వర్కర్ల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వం సరికొత్త సంక్షేమ పాలసీని తీసుకొచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో జయభేరి గ్రౌండ్స్ వేదికగా జరిగిన భారీ సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేతుల మీదుగా తెలంగాణ గిగ్ వర్కర్స్ సంక్షేమ పథకం ఘనంగా ప్రారంభమైంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం.. మొత్తం 12 ప్రధాన హామీలతో తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రత్యేక సంక్షేమ పాలసీని రూపొందించింది. దీని ద్వారా జొమాటో, స్విగ్గీ, ఓలా, ఉబర్, అమెజాన్ వంటి సంస్థల్లో పనిచేసే కార్మికులకు పూర్తి స్థాయి సామాజిక భద్రత లభించనుంది.

ప్రత్యేక గుర్తింపు -- బోర్డు:

గిగ్ వర్కర్లందరికీ ప్రభుత్వం తరఫున ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయడంతో పాటు వారి సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తోంది. విధుల్లో ఉండగా ఏదైనా ప్రమాదం జరిగితే ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రమాద బీమా, కుటుంబ సభ్యుల కోసం వైద్య భద్రతా ప్రయోజనాలను కల్పిస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కార్పొరేట్ కంపెనీలు కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. గిగ్ వర్కర్లను కేవలం సేవలందించే వ్యక్తులుగా కాకుండా దేశ ఆర్థిక అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ఎండనకా, వాననకా రోడ్లపై తిరిగే గిగ్ వర్కర్ల కష్టాలను ప్రస్తావిస్తూ రాహుల్ గాంధీ కీలక ప్రకటన చేశారు. గిగ్ వర్కర్లు కాసేపు సేదతీరడానికి నగరంలో ప్రత్యేకంగా విశ్రాంతి కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, వాటిలో ఉచిత వైఫై సౌకర్యం కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా ఇన్నాళ్లూ పెద్ద పెద్ద కంపెనీల డేటా రికార్డులు మాత్రమే ఉండేవని, కానీ కష్టపడే గిగ్ వర్కర్ల డేటా ఎక్కడా కనిపించేది కాదని అన్నారు. ఇకపై ప్రతి గిగ్ వర్కర్ వివరాలు అధికారికంగా నమోదై ఉంటాయని, ఎక్కడైనా సులభంగా చూసుకునే వెసులుబాటు ఉంటుందని తెలిపారు.

అసలు గిగ్ వర్కర్స్ ఎవరు?

చాలా మందికి గిగ్ వర్కర్లు(+×+ ఔశీతీనివతీం) అంటే ఎవరో తెలియదు. గిగ్ వర్కర్లు అంటే బుకింగ్‌పై పని చేసేవారు. స్టాండప్ కమెడియన్లు, రచయితలు ఎవరైనా ఈ కేటగిరీలోకి రావచ్చు.

దేశంలో దాదాపు 1.5 కోట్ల మంది గిగ్ వర్కర్లు ఉన్నారు. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, దేశంలో గిగ్ వర్కర్ల సంఖ్య షార్ట్ టర్మ్, మిడి టర్మ్‌లో దాదాపు 24 మిలియన్లు కాగా, లాంగ్‌టర్మ్‌లో 90 మిలియన్ గిగ్ వర్కర్లు ఆర్థిక వ్యవస్థలో భాగమవుతారు. ఈ గిగ్ వర్కర్ల ఇన్ కం టాక్స్(×అఓశీఎవీ ఖఱ) కట్టాలా అంటే వారి ఆదాయాన్ని బట్టి ఉంటుంది. వారికి ఇన్ కం టాక్స్ రిటర్న్ ఫారమ్ 4 అంటే, ×= 4 వారికి సరిపోతుందని తెలుసుకోండి.ఎందుకంటే గిగ్ వర్కర్ల ఆదాయం కూడా "వ్యాపారం, వృత్తి నుంచి వచ్చే ఆదాయం" స్వయం ఉపాధి వంటిది. ఉదాహరణకు వైద్యులు, న్యాయవాదులు మొదలైనవారు. అయితే వార్షిక ఆదాయంలో 50 శాతానికి సమానమైన ఖర్చులను చూపడం ద్వారా పన్ను విధించదగిన ఆదాయాన్ని తగ్గించవచ్చు. ఉదాహరణకు ఒక గిగ్ వర్కర్ ఒక సంవత్సరంలో 10 లక్షల రూపాయలు సంపాదిస్తున్నాడనుకుందాం. 5 లక్షల రూపాయలను ఖర్చుగా చూపవచ్చు. ఈ ఖర్చులు మీ పరికరాల వినియోగం, కార్యాలయ మరమ్మతులు, అద్దె, టెలిఫోన్ లేదా మొబైల్ బిల్లులు మొదలైన వాటికి సంబంధించినవి కావచ్చు.ఖర్చులను చూపించిన తర్వాత, గిగ్ కార్మికులు పెట్టుబడి లేదా ఖర్చు చేయడం ద్వారా రూ. 1.50 లక్షల వరకు ఆదాయంపై ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80జ కింద పన్ను ప్రయోజనాలను కూడా పొందవచ్చు. దీని తరువాత మిగిలిన ఆదాయపు పన్ను.. పన్ను విధించదగిన ఆదాయం వర్గంలోకి వస్తుంది. దీనిపై స్లాబ్ ప్రకారం పన్ను విధిస్తారు. అంటే 5 లక్షల వరకు ఆదాయాన్ని వృత్తిపై చేసే ఖర్చులతో భర్తీ చేయవచ్చు. ఆపై ఆదాయపు పన్ను శ్లాబ్‌ను బట్టి గరిష్ఠంగా 30 శాతం వరకు ఉంటుంది.ముఖ్యమైన విషయం ఏమిటంటే.. సాధారణంగా ఱఊ అనేది గిగ్ వర్కర్లు అందుకున్న చెల్లింపు నుంచి తీసివేస్తారు. ఱఊ తీసివేయకపోతే, ముందస్తు పన్నును సకాలంలో జమ చేసేలా జాగ్రత్త పడండి. లేకపోతే, సెక్షన్ 234దీ, 234జ కింద జరిమానా విధించే నిబంధన ఉంది. మీ ఆదాయంపై పన్ను పడే అవకాశం లేకపోతే, ×= ఫైల్ చేసిన తర్వాత ఱఊ మొత్తం తిరిగి మీకు జమ అయిపోతుంది.

నదీ తీరంలో 2,300 ఏళ్ల నాటి సమాధి కుండలు- బయటపడ్డ పురాతన అవశేషాలు!

తమిళనాడులోని తెన్‌పెన్నై నదీ తీరంలో సుమారు 2,300 ఏళ్ల నాటి పురాతన సమాధి కుండలు బయటపడ్డాయి. విల్లుపురం సమీపంలోని ఎస్. మెట్టుపాళయం ప్రాంతంలో చేపట్టిన క్షేత్రస్థాయి పరిశీలనలో ఈ అవశేషాలు వెలుగుచూశాయి. వీటితోపాటు నలుపు, ఎరుపు రంగుల్లో ఉన్న మట్టి పాత్రలు కూడా లభించాయి. ఈ కుండలు అప్పటి అంత్యక్రియల పద్ధతులు, ప్రజల జీవన విధానంపై అవగాహన కల్పించే అవకాశం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు. అయితే, ఈ పురావస్తు అవశేషాలు ప్రస్తుతం నశించే స్థితిలో ఉన్నాయని, వాటిని కాపాడేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని చరిత్రకారులు కోరుతున్నారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, విల్లుపురానికి చెందిన చరిత్రకారుడు కో. సెంగుట్టువన్ నవంబర్ 14న మెట్టుపాళయంలోని తెన్‌పెన్నై నదీ తీరంలో క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు పురాతన సమాధి పాత్రలు కనిపించాయి. అనంతరం ఆ ప్రాంతంలో ఉపరితల అన్వేషణ చేపట్టగా నలుపు, ఎరుపు రంగుల మట్టి పాత్రలు కూడా బయటపడ్డాయి. ఈ విషయంపై సెంగుట్టువన్ మాట్లాడుతూ, ఎస్. మెట్టుపాళయం ప్రాంతంలో సర్వే నిర్వహిస్తుండగా సమాధి కుండలు లభించాయని తెలిపారు. ఆ తర్వాత జరిపిన పరిశీలనలో నలుపు, ఎరుపు రంగుల మట్టి పాత్రలు గుర్తించినట్లు వివరించారు.పురాతన కాలంలో అంతక్రియల సందర్భంగా మరణించిన వ్యక్తుల అవశేషాలను కొన్ని ప్రత్యేకమైన మట్టి కుండల్లో ఉంచి సమాధి చేసేవారు. వీటినే సమాధి కుండలు లేదా సమాధి పాత్రలు అంటారు. కొన్ని సందర్భాల్లో మృతులతోపాటు వారు ఉపయోగించిన వస్తువులను కూడా వాటిలో ఉంచేవారు. ప్రస్తుతం బయటపడిన కుండల్లో ఎముకలు లభించడం వల్ల వీటిని అంత్యక్రియల కోసం ఉపయోగించినట్లు పరిశోధకులు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో లభించిన పాత్రలు పరిమాణంలో చిన్నవిగా ఉన్నప్పటికీ, వాటి తయారీలో ప్రత్యేకమైన కళాత్మకత కనిపిస్తోంది. వీటి లోపలి భాగం నల్లగా ఉండగా, వెలుపలి భాగంలో నలుపు, ఎరుపు రంగుల కలయిక ఉంది. పాత్ర అంచు చాలా పలుచగా, అందంగా రూపొందించారు. వీటికి మూత కూడా ఉండటం విశేషం. అప్పటి ప్రజలు మట్టి పాత్రల తయారీలో చూపిన నైపుణ్యానికి ఇవి నిదర్శనంగా నిలుస్తున్నాయి.

సుమారు 2,300 ఏళ్ల చరిత్ర

తాజాగా లభించిన ఈ సమాధి కుండలు సుమారు 2,300 ఏళ్ల నాటివని పరిశోధకులు అంచనా వేస్తున్నారు. గతంలోనూ ఇదే ప్రాంతంలో పురాతన అవశేషాలు బయటపడ్డాయి. 2019లో సెంగుట్టువన్ బృందం ఇక్కడ క్షేత్రస్థాయి సర్వే నిర్వహించినప్పుడు ప్రత్యేక గుర్తులు కలిగిన మట్టి పాత్రల ముక్కలను గుర్తించింది. దీంతో ఈ ప్రాంతంలో మరిన్ని పురావస్తు అవశేషాలు ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్. మెట్టుపాళయం ప్రాంతంలో అధికారికంగా తవ్వకాలు చేపట్టాలని, ఉపరితల సర్వేలను విస్తృతంగా నిర్వహించాలని సెంగుట్టువన్ కోరారు. ఈ ప్రాంతాన్ని పురావస్తు ప్రాధాన్యం కలిగిన ప్రదేశంగా గుర్తించి 'రక్షిత ప్రాంతం'గా ప్రకటించాలని విల్లుపురం జిల్లా కలెక్టర్‌తో పాటు తమిళనాడు రాష్ట్ర పురావస్తు శాఖకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.ఈ ప్రాంతంలో పురావస్తు అవశేషాలు బయటపడిన నేపథ్యంలో 2020 జులైలోనే సంబంధిత అధికారులకు లేఖ పంపినట్లు పురావస్తు శాఖ పేర్కొంది. ఎస్. మెట్టుపాళయం ప్రాంతాన్ని పరిశీలించి నివేదిక సమర్పించాలని విల్లుపురం జిల్లా పురావస్తు అధికారిని ఆదేశించినట్లు వెల్లడించింది. అయితే, ఆరేళ్లు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదని సెంగుట్టువన్ ఆవేదన వ్యక్తం చేశారు. తెన్‌పెన్నై నదీ తీరంలోని ఈ ప్రాంతంలో ఉన్న పురావస్తు అవశేషాలు ప్రస్తుతం నశించిపోయే ప్రమాదంలో ఉన్నాయని తెలిపారు. అధికారిక తవ్వకాలు, పరిశోధనలు చేపట్టకపోతే విలువైన చారిత్రక ఆధారాలు కనుమరుగయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

శ్రీ అయ్యప్ప స్వామి పూజా మహోత్సవంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఎస్ రాజు 16 నవంబర్ 2026పటాన్ చెరు పరిధిలో ఖాజు గురుస్వామి గారి ఆధ్వర్యంలో సోమశేఖర్ గారు నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి పూజా మహోత్సవ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని, అయ్యప్ప స్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారుఈ సందర్భంగా గురుస్వాములు, అయ్యప్ప భక్తులతో ఆధ్యాత్మిక వాతావరణంలో కొంత సమయం గడిపారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

టీ వై జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావును కలిసి వివాహ ఆహ్వాన పత్రిక మిత్రులతో కలిసి అందజేత





సమస్త ప్రక్షాళనం సంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ ఎస్ రాజు 16 నవంబర్ 2026టీ వై జె ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ చారి కుమార్తె వివాహానికి హాజరుకావాలని కోరుతూ, టీ వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావును రాష్ట్ర, జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా మధుసూదన్ చారి కుమార్తె వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావును ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, రాష్ట్ర కార్యదర్శి జగత్ కృష్ణ, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంతోష్ కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ వారసత్వాన్ని కించపరిచేందుకు బీజేపీ, ఆరెస్సెస్ వ్యూహాలు : కాంగ్రెస్

భారత తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వారసత్వాన్ని కించపరిచేందుకు బీజేపీ, ఆరెస్సెస్ ఒక పథకం ప్రకారం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. అయితే, భారతదేశం అనే భావనలో నెహ్రూ అంతర్భాగమని, ఆ రెండింటినీ ఎవరూ వేరు చేయలేరని స్పష్టం చేసింది. దిల్లీలో జరిగిన 'నెహ్రూ మెమోరియల్ యూత్ ఫెస్టివల్ 2026' ముగింపు సమావేశంలో సీనియర్ నేత జైరాం రమేశ్ ప్రసంగించారు.నెహ్రూ చారిత్రక సేవలను తుడిచిపెట్టేందుకు ఉద్దేశపూర్వకంగా విషప్రచారం జరుగుతోందని జైరాం రమేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం భావోద్వేగాలతో కాకుండా, తార్కికత, జ్ఞానం, వాస్తవాలతో ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఆయన ప్రజలను కోరారు. చారిత్రక పత్రాలను ఆనాటి పరిస్థితులు, నేపథ్యాలకు అనుగుణంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువ పరిశోధకులు, విద్యార్థులు 'నెహ్రూ ఆర్కైవ్' (అవష్టతీఱుతీఎష్టఱజవ.ఱఅ) వంటి ప్రామాణిక ఆధారాలను పరిశీలించాలని సూచించారు. చరిత్ర రచనలోని కీలక అంశాలు, చారిత్రక ఆధారాల ప్రామాణికత, అవగాహన, వాస్తవ ఆధారిత విశ్లేషణపై దృష్టి పెట్టాలని కోరారు.నెహ్రూ కేవలం ఒక గొప్ప ప్రధాని మాత్రమే కాదని, ఆయన ఒక సున్నితమైన, మానవతావాది, మంచి మనిషని చెప్పారు. రాజకీయాల్లో ఇలాంటి వారు దొరకడం చాలా కష్టం అని అన్నారు. మహాత్మా గాంధీ తన మరణానికి కేవలం 19 రోజుల ముందు నెహ్రూకు రాస్తూ, "మీరు చాలా సంవత్సరాలు జీవించి భారతదేశానికి ఆభరణంగా మారండి" అని పేర్కొన్నట్లు ఆయన గుర్తుచేశారు.

Printed, Published and Owned by J BHASKER, and Printed at Sunday Printing Press, H.No.361, Bhagyalaxmi Colony, Quthbullapur, MEDCHAL MALKAJGIRI, Telangana- 500054. and Published from H.No.3-87, Gangaram, Marepalli, Kondapur, SANGAREDDY, TELANGANA - 502306.. Editor: J BHASKER. PRGI NO : TGTEL/25/A3369 Email: samastaprakshalanam@gmail.com. Phone No: 9959479375, 9398191920.